# రాధాకృష్ణ

ఆ అమ్మాయి సానిపిల్ల! పేరు కనకలక్ష్మి, కాని ముద్దుకి కనకం అంటారు, వయస్సు పన్నెండేళ్ళు.

కనకం అందమైనదే. చామనచాయకి తక్కువైన రంగు శరీరం. అయినా, నిర్మలమైన సరస్సులోని తళుకూ, మధ్యాహ్నపు ఆకాశంలోని రక్తీ ఆ శరీరంలో ఘనీభవించివున్నాయి. చేరడేసి కళ్ళల్లో ఎప్పుడూ నవ్వుల నిగనిగ మెరిసిపోతూ వుంటుంది. యవ్వనచిహ్నాలు పరిస్ఫుటంగా పొడగడుతూన్న అందం విడటానికి సిద్ధంగావున్న మల్లెమొగ్గని స్ఫురింపజేస్తుంది...

'కనకం! కలకత్తా వెళదామా?'

'ఎందుకక్కయ్యా?' అంది కనకం విప్పారిన నేత్రాల్లో విస్మయం విస్తరిస్తూ.

'ఎందుకా! వేషాలు వెయ్యటానికి...సినిమాలో ఆక్టు చెయ్యడానికి వెళ్ళుతున్నాను...'

కనకం అక్కయ్యపేరు మిస్. సరళ—అసలు పేరు రంగనాయకి కాబోలు, నాటకాలాడటం మొదలెట్టేక పేరు మార్చుకుంది. సరళ అందమైంది కాకపోయినా, నాజూకుగా అలంకరించికొనీ, సరికొత్త ఫేషన్‌లో బట్టలు సింగారించుకొనీ ఎందరినో తనకి దాసానుదాసులని చేసుకోగలిగింది. ప్రేమచూపడంలో పూర్తియైన నటన ఆమెకి జీవితంలోనే అలవాటు. ఇక రంగస్థలం మీద ఆమె అసమాన. నటనకి తోడు కంఠం వీణె మీటని వెటకారం చేస్తుంది.

కనకం అక్కమాటల కర్థం గ్రహించింది.

'నన్ను వదిలేస్తావు కదా ఇక్కడ?'

'నువ్వుకూడా పాట్టు తీసుకోవాలి'

'అయి బాబో! నాకు నాటకాలంటేనే భయం. అందులోనూ సినిమా ఎలాగక్కయ్యా!'

'నీకేం భయంలేదు! నేను చెప్తానులే...'

'ఏం సినిమా అక్కయ్యా!'

'కృష్ణలీలలు,—నేను యశోద; నువ్వు రాధవేషం వెయ్యాలి...'

కనకం ఆలోచనలో పడిపోయింది. రాధ జ్ఞాపకం తెచ్చుకుంటూంది.........

'ఏం కనకం. ఏంఆలోచిస్తున్నావు?'

'ఏంలే దక్కయ్యా! నేనూ నటించగలను, చేతవుతుందా అని...'

'అదంతా డైరెక్టరు చూసుకుంటాడు...తరిఫీ చేస్తాడు...'

'డైరెక్టరంటే'

'అంటే, సినిమాలో నటించేవారిని తయారుచే చేతకాని వారిచేతకూడా స్వతస్సిద్ధమైన ప్రకృతిని చూపించే శక్తి కల, సృష్టికర్త...ఏం తెలిసిందా!...'

'సరిగ్గా తెలీలేదు. కాని అతడు మానవసహజమైన గుణానికి అతీతుడు, నలుగుర్నీ తెలుసుకొని వశపర్చుకొనే—వాడూ అని అర్థం అయింది... .....' అంటూ కనకం కిటికీలోంచి, దూరంగా గోదావరిలో ప్రతిబింబిస్తూన్న చంద్రకిరణాలని చూస్తూ అగాధమైన ఆలోచనలలో మునిగిపోయింది.

*  *  *

డైరెక్టరు దుర్గాదాసు కవి, చిత్రకారుడు. అతని పద్యములు, కథలు, నాటికలు ఆంధ్రలోకమునకు వన్నె తెచ్చినవి.

రాధ నటనాపరీక్ష నాడు సాగుచున్నది. వారము రోజులకు ముందే, రాధ ఎట్లునటించవలెనో ఆమె చెయ్యము లెట్టివో ఆదుర్గాదాసు స్పష్టపర్చి కనకం తలకెక్కించినాడు. ఆమె పరీక్షలో నెగ్గిన కాని రిహార్సలు మొదలుపెట్టుటకు వీలులేదు.

అది రాధా భక్తిప్రణయ ఘట్టము. దుర్గాదాసు కెదురుగా కనకం—రాధ—నిల్చుంది. నిశ్శబ్దంగా చుట్టూ నిల్చి చూస్తున్నారు తక్కిన నటులు, పరీక్షా ప్రణాళిక. డైరెక్టరు కృష్ణుని పలుకులు పలుకుతున్నాడు.

౫౨౧

రాధా! విస్తుపోయి నిల్చున్నావేం! ఆహ్వానిం
' అతని కంఠం, చిరునవ్వూ రాధ హృదయం
ంపోయేయి......ఆమె పలకవలసినవి రెండే
ం తక్కినది భావప్రకటన. అందులోనే ఆమె
లసింది.

నకం కళ్ళని మైకం కమ్మింది. ఆమైకంలో ఆమె
ం మరిచిపోయింది. ఆమెలోవున్న రాధా స్వరూపం
ంకలు బారింది...

'కృష్ణా...కృ ..ష్ ..ణా...'

రాధకళ్ళల్లో క్షణం మెరిసింది కన్నీటి ఛాయ, భయం
విపోయింది, కాంతి ప్రవహించింది, ప్రేమ పుల
కించింది; ఆమె బుగ్గలలో, పెదిమలలో, ఆపాద మస్త
కమూ. భక్తిచైతన్యం, ప్రణయవిలక్షణతా కెరటము
వెనక కెరటములాగ పారిపోయినై.

'భేష్' అన్నాడు దుర్గాదాసు.

* * *

రాత్రి పది గంటలు.

దుర్గాదాస్ ఆలోచనల్లో మునిగితేలుతూ, విద్యు
ద్దీపంచుట్టూ మూగిన దోమలగోల వింటున్నాడు.

స్విచ్ నొక్కిన చప్పుడు. గదంతా చీకటి గాజుల గలగల.

అతను నివ్వెర పడ్డాడు.

'ఎవరు?'

'నేను రా...కనకం'

'.........'

'నేను రాధ వేషం వెయ్యలేను.'

'అఁ!...ఏఁవి...!'

'మీరు కృష్ణవేషం వేస్తారా!'

'.........'

'.........'

'వెయ్యను...'

'సరే! నేను రాధ వేషం వెయ్యలేను...'

'...... ..'

మళ్ళీ గాజుల గలగల!

'కనకం...'

'.........'

'రాధా!...వుండు...'

'కృష్ణా!...కృ ..ష్...ణా!'

—వఝ్ఝల కాళిదాసు.

# నూలు వడికి రప్పద్మముఖులు

సీ. గుంపు వంపును లేక కొనసాగఁ బ్రోగువెంట మెఱుంగుఁ జూపు పేరెనులు వారఁ
బ్రాయంపుఁ బడుచులఁ బనిగొంటివే దూదియ నెడి పాటలఁ దేనె చినుకులీన
నేకుతోఁ జెలఁగు కేలెత్తుచో భుజమూలకాంతులు బయలు బంగారు సేయఁ
బుడుకఁద్రిప్పెడు రయంబునఁ బైఁటజాఱుచో మినుకుగుబ్బలు తళుక్కని రహింప

గీ. ముడిచికొన్నట్టి తెలిగంజి మడతచీర
లడిది తొడనిగ్గుచేఁ బసుపంటినట్లు
పొసఁగఁ జరణాభ త్రొక్కుడు బొమ్మమీఁద
బచ్చెన ఘటింప వడికి రప్పద్మముఖులు.

—శుకః